“ఎవరైతే జుహ్ర్ నమాజుకు ముందు నాలుగు రకాతులు, మరియు జుహ్ర్ నమాజు తరువాత నాలుగు రకాతులు నిరంతరం ఆచరిస్తాడో, అల్లాహ్ అతడిపై నరకాన్ని నిషేధించినాడు.”

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భార్యలలో ఒకరైన ఉమ్మె హబీబా (రదియల్లాహు అన్హా) ఉల్లేఖన: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను:
“ఎవరైతే జుహ్ర్ నమాజుకు ముందు నాలుగు రకాతులు, మరియు జుహ్ర్ నమాజు తరువాత నాలుగు రకాతులు నిరంతరం ఆచరిస్తాడో, అల్లాహ్ అతడిపై నరకాన్ని నిషేధించినాడు.” [ప్రామాణికమైన హదీథు] [అబూదావూద్, అత్తిర్మిదీ, అన్నసాయీ, ఇబ్న్ మాజహ్ మరియు అహ్మద్ నమోదు
చేసినారు:]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తను వినిపిస్తున్నారు: ఎవరైతే జుహ్ర్ నమాజుకు ముందు నాలుగు రకాతులు మరియు జుహ్ర్ నమాజు తరువాత నాలుగు రకాతులు నమాజు ఆచరిస్తాడో, అలా ఆచరించడాన్ని అతడు ఒక విధానంగా అతడు నిరంతరం నిర్వహిస్తాడో, అల్లాహ్ అతడిని నరకాగ్ని నుండి రక్షిస్తాడు.

http://sunnah.global/hadeeth/te/show/11251